www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 24 ఫిబ్రవరి 2025

5

చిత్తూరు

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో నిర్వహించ నున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉదయం 9 గంటలు కల్లా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులకు వెంటనే తగిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. వెంటనే సమీక్షించి ఫిర్యాదులపై దృష్టి నిలిపి పరిష్కరించాలని సూచించారు.

చదువుదాం.. మార్కులు సాధిద్దాం..

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు, మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీ నిర్వహణకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్నీ చర్యలు చేపడు తోందని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలకు సంబంధించి (మొదటి, ద్వితీయ సంవత్సరాలకు) 2025 మార్చి 1 వ తేదీ నుండి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 30,652 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో మొదటి సంవత్సరానికి సంబంధించి 15,482 మంది (జనరల్ 13,574, ఒకేషనల్ 1,908)ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 15,170 మంది (జనరల్13,136, ఒకేషనల్ 2,034) విద్యార్థులు వున్నారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు వుంటుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల వివరాలు

2024-2025 సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు(జనరల్, ఒకేషనల్) **వివరాలు1.03.25(శనివారం) పేపర్ -1** పరీక్ష ద్వితీయ మాధ్యమం 04.03.25 (మంగళవారం) ఇంగ్లీష్ పేపర్ 1 06.03.25 (గురువారం)
మ్యాథమెటిక్స్ పేపర్1 ఏ), వృక్షశాస్త్రం పేపర్ -1 సివిక్స్ పేపర్- 1 08.03.25 (శనివారం)
మ్యాథమెటిక్స్ పేపర్-1 బి, జంతుశాస్త్రం పేపర్ - 1 హిస్టరీ పేపర్- 1 11.03.25 (మంగళవారం)
ఫిజిక్స్ పేపర్ -1, ఎకనామిక్స్ పేపర్-1 13.03.25 (గురువారం), కెమిస్ట్రీ పేపర్- 1, కామర్స్ పేపర్-1, సోషియాలజీ పేపర్-1 ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ -1 **17.03.25 (సోమవారం)**
పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథమెటిక్స్ పేపర్-1, (బైపిసి విద్యార్థులకు మాత్రమే)
19.03.25 (బుధవారం): మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జాగ్రఫీ పేపర్-1, ఇంటర్మీడియట్ (జనరల్, ఒకేషనల్)

ద్వితీయ సంవత్సరం పరీక్షల వివరాలు

03.03.25 (సోమవారం) పేపర్-2 పరీక్ష (ద్వితీయ మాధ్యమం),05.03.25 (బుధవారం) ఇంగ్లీష్ పేపర్ -2, **07.03.25 (శుక్ర వారం),** మ్యాథమెటిక్స్ పేపర్ -2 (ఏ), వృక్షశాస్త్రం పేపర్ -2 సివిక్స్ పేపర్ -2, **10.03.25 (సోమవారం)** మ్యాథమెటిక్స్ పేపర్-2 (బి), జంతు శాస్త్రం పేపర్ -2 హిస్టరీ పేపర్-2 **2,12.03.25 (బుధవారం)** ఫిజిక్స్ పేపర్- 2 ఎకనామిక్స్ పేపర్-2, 15.03.25 (శనివారం), కెమిస్ట్రీ పేపర్- 2 కామర్స్ పేపర్ -2 సోసియాలజీ పేపర్-2,ఫైన్ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ -2, **18.03.25 (మంగళవారం)** పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 లాజిక్ పేపర్-2, బ్రిడ్జ్ కోర్స్, మ్యాథమెటిక్స్ పేపర్-2 (బైపిసి విద్యార్థులకు మాత్రమే),

పరీక్షల సమయం

20.03.25 (గురువారం) మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 జాగ్రఫీ పేపర్ -2 పరీక్షలు నిర్వహించనున్నారు.

చిత్తూరు జిల్లాలో
ఎస్ఎస్సి పబ్లిక్ థియరీ పరీక్షల వివరాలు

17.03.25 వ తేదీ నుండి 01.4.25 వ తేదీ వరకు పదవ (ఎస్ ఎస్ సి) పబ్లిక్ తరగతి పరీక్షల నిర్వహణ. పరీక్ష సమయం: ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు.

మొత్తం 118 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు. జిల్లా లో 'ఏ' క్యాటగిరీ పరీక్షా కేంద్రాలు -38, బి' క్యాటగిరీ- 37, 'సి' క్యాటగిరి- 43 , మార్చి 2025 పది పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న రెగ్యులర్ ప్రైవేటు మొత్తం విద్యార్థులు 21,248, రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పది పరీక్షల నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18, రెవెన్యూ- 6 పోలీసు-6 వ విద్యాశాఖ- 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఏయిడ్ కిట్లు, ఒ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు, అందుబాటు లో వైద్య సిబ్బంది, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా తగినంత లైటింగ్, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించనున్నారు. దూర ప్రాంత విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకొనేలా బస్సులు నడిపేలా ఆర్టిసి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలన్నారు. ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాల తరలింపునకు సంబంధించి పటిష్ట బందోబస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని అధికారులు సూచించారు.

పరీక్షల ఏర్పాట్లు పూర్తి

జిల్లా వ్యాప్తంగా పది, ఇంటర్ పరీక్షలకు సన్నద్ధమ వుతున్న విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలి. పబ్లిక్ పరీక్షలు అంటే ఎలాంటి భయం చెందాల్సిన అవసరం లేదు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. ప్రశాంత వాతావరణంలో జిల్లాలో పరీక్షల నిర్వహణకు అని ఏర్పాట్లు చేస్తున్నాం. పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి. పది, ఇంటర్ విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసి మంచి మార్కులు పొందాలి.

- సుమిత్ కుమార్, చిత్తూరు జిల్లా కలెక్టర్.

ఇంటర్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించండి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సయ్యద్ మౌలా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మార్చి నెల ఒకటవ తేదీ నుండి జిల్లాలో 50 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ మొదటి రెండవ సంవత్సర పరీక్షలు జరుగుతున్నాయని ఈ సెంటర్లకు చీఫ్ సూపరింటెంట్ డిపార్టుమెంటల్ ఆఫీసర్లను నియమించామని ఇంటర్మీడియట్ బోర్డు సూచనల ప్రకారం పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇంటర్మీడియట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులకు వారి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఎనిమిదిన్నర గంటలకి చేరుకునే విధంగా సూచనలు ఇవ్వాలని పరీక్షలను 9 నుండి 12 గంటల మధ్య ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలా కోరారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పరిశీలన కోసం నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్ దయానంద రాజు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన బల్లలు తాగునీటి వసతి మెడికల్ స్టాఫ్ మందులు, సీసీ కెమెరాలు మొదలైన వాటిని ముందుగానే ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూసే బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లదేనని తెలిపారు. డిఈసి సభ్యులు బాలసుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ పరీక్షలకు ముందు పరీక్షలు తర్వాత కూడా పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలను తగు భద్రత నడుమ తీసుకు రావడం పరీక్ష తరువాత జవాబు పత్రాలను తగు భద్రతతో పోస్ట్ ఆఫీస్ లకు చేరవేయడం లోనూ తగు జాగ్రత్తలు తీసుకొని తగు సూచనలు ఇచ్చి పరీక్షలు బోర్డు ఇచ్చిన సూచనల మేరకు నిర్వహించాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా లోని అన్ని కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కస్టోడియన్ లు డి ఈ సి సభ్యులు శరశ్చంద్రశేఖర్ ,నిర్మల కుమారి హేమలత ,రియాజ్, వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ అధికారి సయ్యద్ మౌలా

పంట పొలాలపై ఏనుగుల దాడి

ధ్వంసమైన పంటను పరిశీలిస్తున్న అధికారి

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లి గ్రామం గోపా లపురం పరిసరాలలో శనివారం అర్ధరాత్రి 12 ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి ధ్వంసం చేశాయి. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఏనుగుల గుంపు భీమవరం అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నాయని తెలిపారు.

బాలాజీకి సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - పలమనేరు: కవి, రచయిత, విమర్శకుడు పెద్ద పంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి, కామాక్షి బాయి, నారాయణరావు స్మారక సాహితీ పురస్కారం అందుకున్నారు. చిత్తూరు జిల్లా రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వారు ఆదివారం సాయంత్రం చిత్తూరులో విజయం విద్యాసంస్థల ఆవరణలో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. అవార్డు వ్యవస్థాపకులు ప్రముఖ రచయిత సి.ఎన్. చంద్రశేఖర్ చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్‌కు సాహితీ పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు , సాహితీ వేత్త కుప్పం రెడ్డమ్మ, సాహిత్య అవార్డు వ్యవస్థాపకురాలు డాక్టర్ కె. రామలక్ష్మి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు జిల్లేళ్ల బాలాజీ, డికె చదువుల బాబు, రచయితలు ఎంఆర్ అరుణకుమారి, జి శ్రీనివాస పాల్గొన్నారు.



కవి, రచయిత పలమనేరు బాలాజిని సన్మానిస్తున్న దృశ్యం

కేజీబీవీ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : కుప్పం మండల పరిధి లోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ ఉద్యోగిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం ఆల స్యంగా వెలుగు చూసింది. కుప్పం పట్టణ పరిధిలో నివసిస్తూ కేజీబీవీలో కుట్లు, అల్లికలు శిక్షకురాలిగా పనిచేస్తున్న మహిళ శనివారం సాయంత్రం తన ఇంటిలో ఆత్మహత్యకు యత్నించినట్లు తన కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఇది గమనించిన వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సమయానికి చికిత్స అందించడంతో బాధితురాలి ప్రాణాలు మిగిలిందంటూ బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై స్పందించిన బాధితురాలు మాట్లాడుతూ తనపై అధికారి అనవసరపు భీదరింపులు తాళలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా గత కొంతకాలం క్రితం కేజీబీవీలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ సైతం అనుమానాస్పదంగా పాఠశాల ఆవరణ లోనే మృతి చెందారు. వంట మనిషి మృతికి సైతం సదరు పాఠశాల ఉన్నతాధికారిణి వేధింపులే కారణ మని స్థానికంగా విస్తృత ప్రచారం జరిగిన సంగతి ప్రజలు మరవకముందే అదే పాఠశాల ఉద్యోగిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి పరిస్థితులలో ప్రస్తుతం జరిగిన ఘటనతో పాటు గతంలో సంభవించిన మరణం పై కూడా సంబంధిత అధికారులు పూర్తి విచారణ జరిపి, నేరస్తులను చట్టరీత్యా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజలతో పాటు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న కెజిబివి ఉద్యోగిని

అలుపెరగని కర్షకులు

- కష్టతరవుతున్న నల్ల బెల్లం తయారీ
- రోజు రోజుకీ తగ్గుతున్న వ్యవసాయాధార పంట
- గిట్టుబాటు ధర లేమి
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కర్షకులు నిత్యం వ్యవసాయంతో ఓ సైనికుడిలా యుద్ధం చేస్తున్నారు. గెలుపు సాధిస్తామన్న ఆశతో ముందుకు సాగుతున్నా.. ఓటమి వెంటాడుతోంది.. ఎప్పుడో ఒకసారి విజయం సాధించి రైతన్న కుటుంబం అప్పుల ఊబి నుంచి బయటపడుతామన్న చిరు ఆశతో ముందుకు సాగుతున్నాడు. నల్ల బెల్లం తయారీలో రైతన్నల జీవితమే తార్కాణం.. అలుపెరగని.. ప్రయాణికుడిలా ముందుకు సాగుతున్నాడు. ఈ రైతు కుటుంబాల బాధలను వర్ణనాతీతం.. గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలో వెదురు కుప్పం మండలం వుంది. ఈ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలలోని అధిక భాగం కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవించేవాళ్లే.. కొంత మంది రైతులు ఎప్పటి నుంచో నల్ల బెల్లం తయారీపై ఎక్కువ ఆసక్తి చూపేవారు. ఈ బెల్లం తయారీ చేయాలంటే రైతులకు ఎంతో ఓపిక, శ్రమ అవసరం.. ఇంటిల్లిపాది ఆ గానుగ పనిలో నిమగ్నం కావాల్సిందే..అయితే ఎంతో కష్టపడి తయారు చేసిన నల్లబెల్లానికి తగిన గిట్టుబాటు ధర లేకపోవడంతో రోజు రోజుకీ చెరుకు పండించే రైతులు క్రమంగా తగ్గుతున్నారు..ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేస్తున్నారు.

నల్ల బెల్లం తయారీ ఎంతో శ్రమ..

పంటకు వచ్చిన చెరుకును, చేనును వ్యవసాయ కూలీలతో కలిసి రైతన్నలు కొన, మొదలు కత్తిరించి, చెరుకుపై కప్పుకున్న ఆకును తొలగించి, మోపులుగా కట్టుకొని , నెత్తిపై మోసుకొని, గానుగ దగ్గరకు చేరుస్తారు. వ్యవసాయ విద్యుత్ ఉన్న సమయంలో ఆ గానుగ యంత్రంలో చెరకును వేసి రసం తీస్తారు. ఆ రసాన్ని పెద్ద బాండలిలలో ఒక దానిలో నింపి, మరొక బాణలిలో ఆ రసాన్ని మరగపెడతారు. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. ఈ చెరకు రసంలో ఉన్న నీటి శాతం పూర్తిగా మరిగే వరకు బాగా మరగ బెడుతారు. ఆ రసం పక్వానికి వచ్చిన తరువాత నల్ల బెల్లంగా మారుతుంది. దీన్ని మరొక దాంట్లో పోసి ఆరబెట్టి చిన్న చిన్న ముద్దలు చేస్తారు. ఇలా రోజుకి మూడు నుంచి నాలుగు వంటలను రైతన్నలు ముద్దలు చేస్తారు.

పొలంలో బెల్లం తయారీలో నిమగ్నమైన మాంబేడు రైతు కుటుంబం

మార్కెట్ ధర ఇలా..ఖర్చు ఆదాయం..

ప్రస్తుతం ఒక నల్ల బెల్లం బండి ధర , (బండి అంటే 750 కేజీలు) రూ.25 వేలు.. సంవత్సరం పాటు కష్టపడిన రైతు కుటుంబాలకు సుమారు ఒక ఎకరా పొలంలో లక్ష యాభైవేల రూపాయల వరకు వస్తుంది. అన్నీ ఖర్చులు ఆ రైతు కుటుంబాలు ఇందులోనే భరించుకోవాలి. అన్నీ ఖర్చులు పోను రైతులకు 50 వేల రూపాయలు ఆదాయం ఉంటుంది. సంవత్సరం పొడుగునా వ్యవసాయాన్ని నమ్ముకుని చేసిన రైతు కుటుంబాలను పరిస్థితి ఏంటో ఇట్టే అర్థమవుతుంది.

ఎవరు వచ్చినా గానుగ ఇంట్లో పనే..

ఎవరు వచ్చినా గానుగ ఆడే రైతుల దగ్గరకు వచ్చినా అక్కడ ఏదో ఒక పని ఉంటుంది.. ఆ సమయంలో పెనుం పక్వానికి వచ్చి ఆ కుటుంబం చెరుకు పంట చేనులో పనిచేస్తుంటే బెల్లం పెనుంలో తిప్పే గుత్తి అక్కడకు వచ్చిన వారు పెట్టి తిప్పాల్సిందే. అక్కడ

నల్ల బెల్లంను ముద్దలు చేస్తున్న మహిళా రైతులు

వ్యవసాయం వదులుకోలేక...

వ్యవసాయాన్ని వదులుకోలేక వేరే పని వెతుక్కోలేక మా పూర్వీకుల కాలం నుంచి ఈ నల్ల బెల్లం తయారీ పైనే ఆధారపడి జీవిస్తున్నాం. కుటుంబ ఖర్చులు, పిల్లలకు కాలేజీ ఫీజులు భరిస్తున్నాం. గతంలా లేదు. వ్యవసాయాన్ని నమ్ముకున్నాం. వదులుకోలేకపోతున్నా. ఇది వదిలేస్తే ఏ పని చేయాలో అర్థం కావడం లేదు.

కె లత , మాంబేడు , వ్యవసాయ మహిళా రైతు, వెదురుకుప్పం.

చెరుకు విస్తీర్ణం తగ్గింది..

గత సంవత్సరం చెరుకు పంట విస్తీర్ణం మండలంలో 432 హెక్టార్లలో ఉండేది. ఈ సంవత్సరం 376 హెక్టార్లలో మాత్రమే చెరుకు సాగుచేస్తున్నారు. చెరకు సాగు గత ఏడాది కంటే ఈ ఏడాది బాగా తగ్గింది.. ఇది ఇంకా తగ్గే అవకాశం వుంది.

- వనిత, మండల వ్యవసాయ అధికారి, వెదురుకుప్పం.

గానుగ కళ్లంలో చెరుకు పిప్పిని ఎండలో కలయబెడుతున్న రైతులు

ఎల్లలు లేనిది సాహిత్యం : డాక్టర్ రాధేయ

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సాహిత్యానికి ఎల్లలు లేవని , ఉత్తమ సమాజ నిర్మాణంలో సాహిత్యం పాత్ర విస్మరించలేమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రాధేయ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక విజయం డిగ్రీ కళాశాల సమావేశ మంది రంలో గంటా కమలమ్మ సాహితీ పురస్కారాన్ని , తుల శ్రీనివాస్, సాంబమూర్తిలకు సంయుక్తంగా, నిర్వాహకులు గంటా మోహన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధేయ మాట్లాడుతూ తెలుగు భాషను, సాహిత్యాన్ని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత సాహితీవేత్తలపై వుందన్నారు. ప్రతిష్టాత్మక గంటా కమలమ్మ స్మారక పురస్కారాన్ని తెలంగాణ కవి తుల శ్రీనివాస్, ఉత్తరాంధ్ర యువ కవి సాంబమూర్తి అందుకోవడం ప్రశంసణీయమన్నారు. ప్రముఖ వైద్యురాలు ,సాహితీ వేత్త డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రుల స్మారకార్థం సాహితీ పురస్కారం అందించడం మంచి సంప్రదాయమని అభినందించారు. అమ్మను మించిన సాహితీవేత్త ప్రపంచంలో లేరని , ప్రతి జీవికి తొలి బడి ,తల్లి ఒడేనని పేర్కొన్నారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాకం నాగరాజా మాట్లాడుతూ నేటితరం పుస్తక పఠనం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్, సాంబమూర్తిలను జ్ఞాపిక, పదివేల రూపాయల నగదు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ, తెలంగాణ శ్రీకాకుళం ప్రాంతాలకు చెందిన తమకు ఈ పురస్కారం అందించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పురస్కార వ్యవస్థాపకులు గంటా మోహన్ అధ్యక్షత వహించగా, సాహితీ ప్రముఖులు పలమనేరు బాలాజీ ,పల్లిపట్టు నాగరాజు, గిరిధరన్, మేఘనాథ్ రెడ్డి, తులసినాథం నాయుడు, యువ శ్రీ మురళి, హరి నాయుడు, గల్లా మాధవి లత, రాజారత్నం రెడ్డి, కృష్ణంరాజు, శ్రీనివాస్, మూరి శెట్టి గోవిందు, గంటా రాజా, పాడి రమేష్ బాబు, అన్సారి, తదితరులతోపాటు సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సగం ధరకే పుస్తకాలకు విశేష ఆదరణ

పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని భావించి.. సగం ధరకే పుస్తకాలను అందించాలని ఏర్పాటు చేసిన బుక్ స్టాల్‌కు పాఠకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఆదివారం ఉదయం, స్థానిక పిసిఆర్ కళాశాల ముందు అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ప్రముఖ రచయిత డాక్టర్ రామలక్ష్మి ప్రారంభించారు. అన్ని రకాల పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచడం ప్రశంసణీయమని అభినందించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పుస్తక ప్రియులు , సాహిత్య అభిమానులు పుస్తకాలు కొనుగోలు చేశారు.

సగం ధరకే పుస్తక విక్రయ ప్రదర్శన

మొగిలికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - పలమనేరు: చిత్తూరు, పలమనేరు జాతీయ రహదారిపై వున్న మొగిలి గ్రామంలోని శ్రీ మొగిలీశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు పలమనేరు డిపో నుండి 16, ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ స్వామి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 1.పలమనేరు నుండి మొగిలి మధ్య 5 బస్సులు. ఛార్జీ -20, 2. గుడియాత్తం , మొగిలి మధ్య 11 బస్సులు నడప నున్నారు. ఛార్జీ-70, భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని డిపో మేనేజర్ కోరారు.

కుప్పం టౌన్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడుపల్లి మండల పరిధిలోని మల్లప్ప కొండకు కుప్పం నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్రవిడ కూడలిలోని మల్లప్ప కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారు. శివరాత్రి రోజు భక్తుల రాక మరీ ఎక్కువ ఉంటుంది. వారి సౌకర్యార్థం కుప్పం నుండి మల్లప్ప కొండకు 15 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. స్వామివారి భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం కడా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ఫిబ్రవరి 24వ తేదీ నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు.

గెనిసిగడ్డలకు ప్రసిద్ధి 'మంగళం'

- విత్తనం లేని పంట
- 50 ఎకరాలలో సేద్యం

ప్రజాశక్తి- పుంగనూరు: పడమటి మండలమైన పుంగనూరులో ప్రతి సీజన్‌కు రైతులు ఆయా పంటలను పండించడంలో మెలకువలు నేర్చుకున్నారు. శివరాత్రి, సంక్రాంతి పండుగలకు విరివిగా గెనిసిగడ్డలను కొనుగోలు చేసి ప్రజలందరూ అత్యంత ప్రీతితో తినడం ఈ ప్రాంత ప్రజలకు అలవాటు. పుంగనూరు మండలంలో గెనిసిగడ్డల పంటలకు ప్రత్యేకమైన గుర్తింపు కల్గిన గ్రామాలు రెండు ఉన్నాయి. అవి మంగళం, గెరిగపల్లె..ఈ గ్రామాల్లో సుమారు వెయ్యి కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో సుమారు 50 శాతం మంది తరతరాలుగా గెనిసిగడ్డల పంటలు పండించి అదే వృత్తిగా అలవర్చుకుని జీవనం సాగిస్తూ ఉపాధి పొందుతున్నారు.

గెనిసిగడ్డల పంటకు విత్తనాలు లేవు. కేవలం మొలకలతో మాత్రం ఈ పంటను పండిస్తున్నారు. ఎక్కువగా ఈ పంటను అక్టోబర్ నెలలో మొలకలు నాటుతారు. శివరాత్రి, సంక్రాతి పండుగలకు ఈ పంటలు వచ్చి, ప్రజలు వీటిని తినేలా పండిస్తారు. సుమారు 150 ఎకరాలలో ఈ పంట సాగు చేస్తారు. ఒక ఎకరానికి యాభై టన్నులు గడ్డలు పండుతాయి. ఒక ఎకరానికి రూ. 10 వేలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అయితే ఆదాయం బాగానే ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఎక్కువగా ఈ పంట మెత్తటి నేలలోనే అధిక దిగుబడులు వచ్చి, గడ్డ ఎక్కువ మోతాదులో సుమారు అర్ధకిలో బరువు కలిగి ఒక్కొక్క గడ్డ ఉంటుంది. ఇసుక నేలలో పంట అంతగా పండేందుకు అవకాశం ఉండదు.

పంట పండించే విధానం

గెనిసిగడ్డల పంట చేసేందుకు రైతులు పొలాన్ని దుక్కి చేస్తారు. అనంతరం సేంద్రియ ఎరువులు భూమిలో వేసి , పొలాన్ని కలియదున్ని పాదులు కడతారు. గడ్డలు తొలి , గడ్డ పక్కన గెనిసిగడ్డ మొలకులను నాటుతారు. ఆ మొలకలకు రెండు రోజులకు ఒకసారి నీరు పెట్టి, మొలకలు బతికిన అనంతరం కొన్ని రసాయన ఎరువులు వేస్తారు. సుమారు నెల రోజుల తరువాత మొక్క తీగలు ఎగబాకుతాయి. ఇలాంటి తీగలను జాగ్రత్తగా విరిగిపోకుండా రైతులు నాలుగు నెలల పాటు అటు ఇటు తిరగవేస్తూ జాగ్రత్తగా నీరు కడుతూ కాపాడుతారు. మూడోనెల నుంచి భూమి లోపల గెనిసిగడ్డలు తయారవుతుంది. నాల్గవనెల పూర్తైయ్యేలోపు భూమిలో గడ్డలు తగిన పరిమాణంలో తయారౌతుంది. ఈ సమయంలో భూమి పైభాగం పగుళ్లబారుతుంది. దీనిని బట్టి రైతులు పంట పండినట్లుగా నిర్ధారించి , కూలీలచే జాగ్రత్తగా గుద్దిళ్ల అనే ఇనుప పనిముట్ల సహాయంతో గడ్డలు దెబ్బతినకుండ భూమిని త్రవ్వి గడ్డలను బయటకు తీస్తారు. ఈ గడ్డలను నీటిలో కడిగి మట్టిలేకుండా శుభ్రం చేసి విక్రయాలు చేపడుతారు. ఒక్కొక్క కిలో గెనిసిగడ్డలు రూ.10 ల నుంచి 15 వరకు ధర పలుకుతుంది. రైతులు పంటను కొద్దిగా తవ్వి ప్రతి రోజు మార్కెట్‌కు తరలిస్తారు. పంటతో నష్టం రాకుండా, రైతు మార్కెట్ అవసరాన్ని బట్టి పండించే ఏకైక పంట గెనిసిగడ్డల పంట. ఈ పంట నాలుగు నెలల్లో పూర్తి కాగానే తీగలను కోసి పశువులకు మేతగా వినియోగి స్తారు. రైతులు ఆ పొలాన్ని దున్ని వేస్తారు. అనంతరం ఆ పొలంలో గెనిసిగడ్డ వేర్లలో తిరిగి మొక్కలు మొలుస్తుంది. వాటిని రైతులు జాగ్రత్తగా తీసుకెళ్లి గెనిసిగడ్డల పంట పండించేం దుకు పొలాల్లో నాటుతారు. రైతుకు విత్తనాలు లేకుండా తీగలతో పండే ఏకైక పంట గెనిసిగడ్డ కావడం విశేషం.

వివిధ ఆహార పదార్థాలు తయారీ

గెనిసిగడ్డలను పిల్లలు, పెద్దలు అనే తేడాలు లేకుండా తీయ్యటి రుచికలిగిన పచ్చి గడ్డలను తింటారు. కొంత మంది కాల్చి, మరికొంత మంది బెల్లం నీటిలో , ఉప్పు నీటిలో ఉడికించి ఈ గడ్డలను తింటారు. ఒబ్బట్లు, సాంబారు, తాళింపుకు ఈ గడ్డలను వినియోగిస్తారు. చక్కర వ్యాధి గ్రస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఈ గడ్డల ద్వారా ఉండకపోవడంతో వారు కూడా తింటారు.

మార్కెట్..

పుంగనూరు మండలంలో పండించిన గెనిసి గడ్డలను బెంగళూరు, చెన్నై, తిరుపతి, హైదరాబాదు, కుప్పం, పలమనేరు, మదనపల్లె ప్రాంతాలకు తరలిస్తారు. ఈ పంట పండించిన రైతులు ఎక్కువ భాగం స్వయంగా ఇతర పట్టణాలకు వెళ్లి విక్రయాలు కొనసాగించి రావడం అలవర్చుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారులు పంటను పొలంలోనే కొనుగోలు చేసి ఒక్క సారిగా గడ్డలను తవ్వి టెంపోల్లో తీసు కెళతారు. పొలం వద్ద సుమారు రూ.15 లకు కొనుగోలు చేసి , బయట ప్రాంతాల్లో రూ. 25 ల నుంచి 30 ల వరకు విక్రయిస్తారు.

రేపు ఇంటర్వ్యూలు: ఎంపిడివో

హరిప్రసాద్ రెడ్డి ఎంపిడివో

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్ధిదారులు ఎంపిక కోసం ఇంటర్వ్యూలు ఈ నెల 25వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 –25 ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారుల ఈనెల 25వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గంగాధర నెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత బ్యాంకు మేనేజర్లు ఎంపీడీవో సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. రుణాలు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న వివరాలతో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

కార్వేటి నగరంలో ఇంటింటికీ చెత్తను తొలగిస్తున్న దృశ్యం

ఇంటింటికీ చెత్త సేకరణ

ప్రజాశక్తి - కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయతీలో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఈవోపిఆర్డి నాగ రత్నమ్మ, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో చెత్త సేకరణ చేశారు. ఈఓఆర్డి నాగరత్నమ్మ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రజలంతా ఆరోగ్యకరంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. ప్రతి ఇంటి వద్ద ఉన్న చెత్తను తీసుకుని బృందావనం వద్దకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటిని వృథా చేయ కుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్వేటి నగరంలో చాలా వీధులు పరిశుభ్రంగా ఉండడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

సంపద కోసమే చెత్త సేకరణ

ప్రజాశక్తి -వెదురుకుప్పం: సంపద కోసమే చెత్త సేకరణ చేస్తున్నట్లు ఈవో అండ్ పిఆర్డి పురుషోత్తం పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ కమిషనర్ , కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఇంటింటికీ చెత్త సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆదివారం వెదురుకుప్పం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో ఇంటింటికీ చెత్త సేకరణ చేశామన్నారు. సేకరించిన చెత్తను సంపద సృష్టించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా మండలంలోని జక్కిదొన, గంటావారి పల్లి, నలవెంగన పల్లి, పాతగుంట, మాంబేడు గ్రామ పంచా యతీలలో ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించా మని తెలిపారు. ఈ సేకరణను ఈఓపిఆర్డి పరిశీలించారు. ఆయన వెంటపంచాయతీ కార్యదర్శు లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఎస్ఆర్ పురంలో చెత్త సేకరిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఎస్ఆర్ పురం : ప్రతి ఇంటి నుండి తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి వాటితో ఎరువులు తయారు చేసి, ఆ సంపదతో మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎస్ఆర్ పురం పంచాయతీ అధికారి కోదండరామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్‌ను మండలంలోని 23 పంచాయతీలలో ప్రతి ఇంటింటికి తిరిగి తడి చెత్త పొడి చెత్తను సేకరించామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం అందరూ అధికారులు గ్రామ పంచాయితీలలో విధులకు హాజరై, గ్రామాలలో ఉన్న అన్ని చెత్త కుప్పలు, రోడ్ మార్జిన్, రోడ్ ప్రక్కలలో ఉన్న పశువుల పేడ దిబ్బలు తొలగించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

రేపు బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులకు ఈనెల 25న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మురళీధర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 25న బందార్లపల్లి, రామకుప్పం, మణింద్రం, పెద్దూరు, ననియాల తండా, నారాయణపురం తండా, విజలాపురం, వీర్నమల, బల్ల, ఉన్సిగాని పల్లి, సింగసముద్రం కంచన బల్ల, గొరివిమాకులపల్లి, పంద్యాలమడుగు, పిఎంకె తండా, 27న చెల్లిగాని పల్లి, కొంగనపల్లి, బైపరెడ్లపల్లి, రాజుపేట పంచాయతీల్లోని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయం వద్ద 25న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక అధికారులు

గడ్డివామి దగ్ధం

రూ.15వేల ఆస్తి నష్టం

ప్రజాశక్తి -సోమల:

సోమల మండలం నెల్లిమంద పంచాయతీ చింతల వారి పల్లి గ్రామానికి చెందిన పి బాలసుబ్రమణ్యం అనే రైతు తన ఇంటి సమీపంలో వరిగడ్డి వామి వేసుకున్నాడు. శనివారం రాత్రి సుమారు 10 గంటల 30 నిమిషాల ప్రాంతంలో ప్రమాద వశాత్తు మంటల్లో గడ్డివామి దగ్ధమైంది. పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి అందిన సమాచారంతో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా గడ్డివామి అగ్నికి ఆహుతి అవుతూ ఉండగా మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక యంత్రం ద్వారా నీటిని చల్లి పూర్తిగా మంటలను అదుపు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన గడ్డివామికి నిప్పు పెట్టారని, ఈ ప్రమాదంలో 15 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఐరాలలో

పరిశుభ్రతకే చెత్త సేకరణ

ప్రజాశక్తి - ఐరాల: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఐరాల మండలంలో 28 గ్రామ పంచాయతీలలో 252 హ్యాబిటేషన్స్, 42 మంది హరిత రాయబారులు పనిచేస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఈ రెండు రోజులలో ఇంటింటి నుండి హరిత రాయబారుల ద్వారా తడి చెత్త,పొడి చెత్త సేకరించడమే కాకుండా ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి అందించాలని, మన గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వుందని అందులో ఈ తడి చెత్త నుండి ఎరువు తయారు చేసి అమ్మడం జరుగుతుందని. పొడి చెత్తను కూడా అమ్మడం వలన పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని , గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ రెండు రోజుల స్పెషల్ డ్రైవ్ లో నాలుగు ట్రాక్టర్లు మూడు, ఆటోలు 25 ట్రైసైకిళ్లు ఉపయోగించి గ్రామాలలోని చెత్తకుప్పలను పేడదిబ్బలను ఊరికి దూరంగా తరలించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పారిశుధ్య సిబ్బంది, హరిత రాయబారులు పాల్గొన్నారు.

మూషిక వాహనంపై వినాయక ఉత్సవం

ప్రజాశక్తి -బంగారుపాలెం: మూషిక వాహనంపై వినాయక ఉత్సవం మండలంలోని మొగిలి గ్రామంలోని మొగిలి శ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మొగిలి గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత మొగిలిశ్వర స్వామి ఆలయంలో అంకురార్పణ మూషిక వాహనంపై వినాయక ఉత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారని ఉభయదారులుగా బంగారుపాళ్యం చెందిన సరస్వతి సుధాకర్ నాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దట్టంగా కప్పేసిన పొగమంచు

సోమలను కప్పేసిన పొగ మంచు

ప్రజాశక్తి -సోమల:

మండల కేంద్రమైన సోమలను పరిసర ప్రాంతాలను ఆదివారం ఉదయం దట్టమైన పొగ మంచు దుప్పటిలా కప్పేసింది. పొగ మంచు కారణంగా 10 అడుగుల దూరంలోని మనుషులు కాని, ఇతర వస్తువులు కాని కనిపించని పరిస్థితి ఏర్పడింది. 6 గంటలకు ప్రారంభమైన పొగమంచు 9 గంటల వరకు దట్టంగా కురుస్తూనే ఉండగా ఆపై సూర్యకిరణాలు మంచును చీల్చుకుంటూ ఎండ కాసింది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు పొగ మంచు కారణంగా ఉదయం చలి మంటలు వేసుకొని వెచ్చదనాన్ని పొందారు.

కుంభాభిషేకరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కుంభాభిషేకం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి రొంపిచర్ల:

పులిచెర్ల మండల కేంద్రంలో శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవాల్లో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త మురళీమోహన్ రెడ్డి పెద్దిరెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు విచ్చేశారు.

మహిళకు ఇంటి నిర్మాణ హామీ ఇస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

చల్లా రామచంద్రారెడ్డి మంచి మనసు

ప్రజాశక్తి -రొంపిచర్ల :

రొంపిచర్ల మండలంలో కార్యకర్తల ఆహ్వానం మేరకు శుభకార్యానికి బయలుదేరుతున్న చల్లా బాబు వెళుతున్న దారిలోని ఓ పూరి గుడిసెను చూసి వెంటనే కారు దిగి గుడిసెలోకి వెళ్లి అక్కడ నివసిస్తున్న వారి యోగక్షేమాలు తెలుసుకొని, వారి పరిస్థితిని విచారించి చలించిపోయారు. వెంటనే గృహ నిర్మాణ శాఖ వారికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. పుంగనూరు నియోజకవర్గంలోని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని , వాటిని వీలైనంత తొందరగా పరిష్కరిస్తారని అన్నారు. ఎంతటి గొప్ప మనసును చాటుకున్న చల్లా బాబుకు ప్రజలు అభినందనలు తెలిపారు.

రీసర్వేతో రైతులకు అన్ని అవస్థలే

రీసర్వేను రద్దు చేయాలని పాచిగుంట సర్పంచ్ డిమాండు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: వైసిపి హయంలో జరిగిన రీ సర్వే కార్యక్రమంతో పాచిగుంట పంచాయతీలోని రైతులందరికీ అవస్థలు తప్పడం లేదని ఆ పంచాయతీ సర్పంచ్ విజయమ్మ వాపోయారు. గంగాధర నెల్లూరులో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే థామస్ కు పాచిగుంట సర్పంచ్ రాసిన వినతిపత్రాన్ని టిడిపి నేతలు ఆయనకు అందించారు. పాచిగుంటలో భూముల రీసర్వే సక్రమంగా జరగలేదని, దీని మూలంగా రైతుకు రైతుకు మధ్య సమస్యలు ఏర్పడుతోందన్నారు. బ్యాంకులో రైతులు కొత్తగా రుణాలు పొందాలన్న భూములకు సంబంధించి పాచిగుంట రెవెన్యూ పరిధిలో భూముల వివరాలు ఆన్ లైన్ లో చూపించడం లేదని, అందువల్ల బ్యాంక్ లో

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న పాచిగుంట సర్పంచ్

రుణాలు కొత్తగా తీసుకోలేక పోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ పంచాయతీలో మళ్లీ భూముల రీసర్వే కార్యక్రమాలు నిర్వహించి, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే తప్పులను సరిదిద్ది రైతులకు న్యాయం చేయాలని ఆ వినతి పత్రంలో సర్పంచ్ విన్నవించారు.

అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్‌గా ముబారక్

ప్రజాశక్తి - పలమనేరు:

అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్‌గా పోలీస్ రిలేషన్‌షిప్ విభాగానికి సంబంధించి ప్రధాన పాత్ర పోషించడానికి (క్రైమ్ కంట్రోల్) పట్టణానికి చెందిన సయ్యద్ ముబారక్ నియమి తుల య్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ సత్య కన్నదాసన్ ఆధ్వర్యంలో చెన్నైలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముబారక్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న నరేంద్ర గుప్తా ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ముబారక్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ రిలేషన్ షిప్ సెల్ డైరెక్టర్‌గా నియమించినందులకు జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. విజిలెన్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ అధికారులకు తన వంతు తోడ్పాటు, నిస్వార్ధ సేవలు అందించి, అవినీతి రహిత సమాజానికి కృషి చేస్తానన్నారు.

వైసిపికి పూర్వ వైభవం : హఫీజ్

ప్రజాశక్తి - కుప్పం రూరల్ : వైసీపీకి కుప్పంలో పూర్వ వైభవం తీసుకువస్తామని కుప్పం పట్టణ వైసిపి అధ్యక్షులు ఆదివారం నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో హఫీజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి కుప్పం నియోజకవర్గం నుండి వైసిపి వివిధ విభాగాల అధ్యక్షులు హాజరయ్యారని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. ఆయనతో నియోజక వర్గంలో పార్టీ పరిస్థితులపై చర్చించామని తెలిపారు. ఆయన పట్టణంలో వైసిపికి పూర్వ వైభవం తీసుకురావడానికి తగిన సలహాలు సూచనలు అందించారని తెలిపారు. పార్టీ అధిష్టానం


వైసిపి సమావేశంలో పాల్గొన్న వైసిపి నాయకులు

అండగా ఉంటుందని, వైసిపి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోహన్ రామ్, రాజ్ కుమార్, నాగరాజ్, విజయ్ అరవింద్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: అధికారుల ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో ఇంటింటికి చెత్త సేకరించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు చేరవేయు కార్యక్రమాన్ని ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. గంగాధర నెల్లూరు మండలం, 32 గ్రామపంచాయతీలో ఇంటింటికి చెత్త సేకరించి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించామని ఆయన తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరును, వర్మీ కంపోస్టు తయారీ వంటి అంశాలను మెరుగుపరుచుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కిరణ్, మాజీ సర్పంచ్ జాన్‌లు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ హరి ప్రసాద్‌రెడ్డి

మాల గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి -వెదురుకుప్పం : మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురుకుప్పం ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ పొదలపల్లి బాబు , పివికెఎన్ కళాశాల, చిత్తూరులో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ నాం పల్లి బాబులు మాల గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జోనల్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు డిబిఎంఎస్ హాస్పిటల్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. డాక్టర్ పొదలపల్లి బాబు చిత్తూరు జిల్లాకు కో–ప్రెసిడెంట్ గా ఎన్నికవడం విశేషం. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీనియర్ల అనుభవం, సేవలు సంఘ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ పొదలపల్లి బాబు, డాక్టర్ నంపల్లి బాబు లను ఆదివారం అభినందించారు.

మాట్లాడుతున్న మాల గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు

చెత్త సేకరణకు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-సోమల: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం ఈనెల 22, 23 శని ఆది వారాలలో స్పెషల్ డ్రైవ్ కింద గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆదివారం ఉదయం 6 గంటలకే మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులతో కలిసి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ తడి పొడి వ్యర్థాలను ఏ విధంగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలి అన్న వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రాలకు తడి పొడి చెత్తను సేకరించి కేంద్రాలలో ఏర్పాటుచేసిన తొట్టెలలో చెత్తను వేసి అందులో వానపాములను విడిచిపెట్టి కంపోస్ట్ ఎరువును తయారుచేసి వాటిని రైతులకు అమ్మి తద్వారా వచ్చే ఆదాయంతో పంచాయతీల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని ఇందుకోసం ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త ఏ విధంగా వేరు చేయాలో తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధికి పంచాయతీ లో పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తూ సహకరించాలని కోరారు.

వైభవంగా గంగమ్మ ఆలయ కుంభాభిషేకం

ప్రజాశక్తి -కార్వేటినగరం : మండల పరిధిలోని ఎస్ఎన్ కండిగ గ్రామం పరిధిలోని బిసి కాలనీలో నూతనంగా ఎర్పాటు చేసిన శ్రీ కరకమని గంగమ్మ ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారు. టిటిడి ఆధ్వర్యంలో 10 లక్షలు నిధులు మంజూరు కాగా, గ్రామస్థులు సహకారంతో 15 లక్షలు వెచ్చించి 25 లక్షలతో ఆలయం నిర్మించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ సంజీవ కృష్ణ మందడి, వైస్ ఛైర్మన్ రామ కృష్ణ మందడి తెలిపారు. కుంభాభిషేకం సందర్భంగా 160 కళాశాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంగళ వాయిద్యాల నడుమ మేళతాలాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించి, హోమాలు చేపట్టారు. ఆలయంలో ప్రత్యేక పుష్పాల ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వార్తల సురేష్ మందడి, పట్టెం కాంతారావు, ఆనంద మందడి,మార్కొండయ్య మందడి, జయరాం మందడి, నారాయణ, వెంకటేష్, మురళి, గోవర్ధన్, వెంకట్రాయలు, ఆలయ ధర్మకర్త సోమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరకమని గంగమ్మ ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్న భక్తులు

క్రైం న్యూస్

ఆత్మహత్యకు పాల్పడ్డ ఉమ

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ వినాయక నగర్ గ్రామానికి చెందిన ఉమ (40) కడుపునొప్పి తాళలేక శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో వారి కుటుంబ సభ్యులు కాపలా ఉన్న మామిడి తోట లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివశంకర్ ఆదివారం తెలిపారు. 20 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం నేపాల్ నుండి వచ్చి వినాయక నగర్ లో స్థిరపడి అక్కడే ఉన్న మామిడి తోటల్లో కాపలాదారులుగా ఉంటూ భార్యా భర్త ఐదుగురు పిల్లలు జీవనం సాగిస్తుండేవారు. ఈ క్రమంలో ఉమకు అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుండేది. శనివారం రాత్రి వారు కాపలా ఉన్న మామిడి తోట లోనే చెట్టుకు ఉరివేసుకొని మృతి చెంది ఉండగా భర్త ఆమె కుమారుడు గుర్తించి విషయాన్ని ఆదివారం పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: పాలేరు ఫ్లైఓవర్ వద్ద శనివారం చేపట్టిన వాహనాల తనిఖీలో పట్టుబడిన ఐదుగురు మద్యం తాగి వాహనాలు పడిన వారితో పాటూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన 15 మందికి కోర్టు జరిమానా విధించిందని సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 15 మందిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించినట్లు మొత్తం 65 వేల రూపాయలు జరిమానా విధించారన్నారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుకు హాజరుపరచగా, జడ్జి ఉమా దేవి జరిమానాలు విధించారన్నారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని, నియమాలు పాటించకపోతే భారీ జరిమానాలు, శిక్షలు తప్పవని హెచ్చరించారు.

పోలీసుల అదుపులో కారు డ్రైవర్

కారు డ్రైవర్ అరెస్ట్

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: నిర్లక్ష్యంగా కారు నడిపిన డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన, బంగారుపాలెం మండలం ఎంబిటి రోడ్డు ఆర్ఆర్ నగర్ వద్ద బంగారుపాలెం మండలం, కరిడి వారి పల్లికి చెందిన గౌతం(20), బంగారుపాలెం మండలం, తగ్గువారిపల్లి, సాయి నగర్‌కు చెందిన ఉమాపతి(16)లు ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంలో మొగిలి వెంకటగిరి గ్రామం నుండి బంగారుపాళ్యం వైపు వెళుతుండగా ఆ సమయంలో బంగారుపాళ్యం నుండి పలమనేరు వైపుగా వెళుతున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ విద్యార్థులను ఢీకొన్నాడు. వారికి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్ వెంటనే పారిపోయాడు. ఆదివారం అతన్ని రాగిమానుపెంట క్రాస్ వద్దఅదుపులో తీసుకున్నామని సీఐ తెలిపారు. అతను మునిరత్నం కుమారుడు నరేంద్రగా గుర్తించామని తెలిపారు. అతన్ని అరెస్ట్ చేసి కోర్టుకు పంపగా రిమాండ్‌కు తరలించారని తెలిపారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - చౌడేపల్లి : నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ చిన్నాగునపల్లిలో ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో అమాస నాగరాజా అనే వ్యక్తికి చెందిన నిర్మాణంలో ఉన్న ఇంటి వెనుక బంగి రాజప్ప నాటు సారా విక్రయిస్తుండగా అతని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. అతని వద్ద నుంచి సుమారు 20 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

117 జీవో రద్దు చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పాఠశాల విద్యాశాఖ 117 జీవోను రద్దుచేసి, పాత విధానాన్ని కొనసాగించాలని, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు పుత్తూరు డివిజన్ విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు, మండల విద్యాశాఖ అధికారులు ఆదివారం ఆయన గృహంలో కలిసి వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రాబోవు మార్చిలో జరిగే పదవ తరగతి విద్యార్థులకు చక్కటి తర్ఫీదు నిచ్చి మంచి ఫలితాలకోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, తిరుమల రాజు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, నమశివాయ, హరి ప్రసాద్ వర్మ, పద్మావతి, తులసి రామ్ పాల్గొన్నారు.